4270886 01

# ప్రబోధ 18

సర్వమృగములందు సామాన్య తెలివుండు
భుక్తి భోగములన్ని పొందుచుండు
అట్టి తెలివి యున్న నరుడు మృగమెకదా
మనిషి కాడు వాడు మహిని పుత్ర.
దేవుని ఎరుగ నట్టి తెలివి ఒక్కటె చాలు
తత్తరంపు తెలివి తప్పదేల?
దేవునెఱుగనట్టి తెలివే మి తెలివయా
పొట్టకూటి కొరకు గిట్టు తెలివి.

ప్రేమ స్వరూపులారా!

ప్రతి మానవునియందు రెండు విధములైన స్వభావములుంటున్నవి. ఒకటి యిష్టము రెండవది అయిష్టము. ఒకటి ప్రీతి రెండవది అప్రీతి. దీనినే శాస్త్రము ద్వంద్వము అని చెప్పుతూ వచ్చింది. ఇట్టి యిష్టాఅయిష్టములనే వేదాంత పరిభాషయందు మరొక పేరుగా వ్యవహరిస్తూ వచ్చింది. సన్నికర్ష, విప్రకర్ష అని చెబుతూవచ్చింది. సన్నికర్ష అనగా ఒక వస్తువు దూరముగా నున్న మరొక వస్తువును దగ్గరకు ఆకర్షించుకోటం. అదే విధముగనే ఒక మనిషి మరొక దూరముగా నున్న మనిషిని తన దగ్గరకు ఆకర్షించుకోటం. విప్రకర్ష అనగా సమీపమునందున్న ఒక వస్తువును తననుండి దూరము చేయటమే. ఒక వస్తువునకు సమీపముగా నున్న మరొక వస్తువును అతి దూరముగావించు కోటమే విప్రకర్ష. ఈ రెండింటి యొక్క సంబంధ బాంధవ్యమును పురస్కరించుకొనియే మానవుడు జగత్తునందు తన జీవితమును సాగించుకుంటూ వస్తున్నాడు.

ఈ సన్నికర్షనే పరమ భక్తిగా భావిస్తూ వచ్చారు. భక్తి అనగా భజ సేవాయాం భజ్ అనే ధాతువునుండి పుట్టినది. భజ్ అనే ధాతువు దీనికి ప్రధానమైన మూలస్థానము. భజ్ అనగా కొలువు అని ఒక అర్థము. భయముతో కూడిన స్నేహమని మరొక అర్థము. ఈ విధమైన భక్తి ప్రపత్తులను చాటే నిమిత్తమై కొన్ని విధములైన ఆదర్శములను ఆధారములను అప్పుడప్పుడు అవతారములు జగత్తునకు సంభవిస్తుంటాయి. కాని కొలువు చేయటమనిగాని, భయముతో కూడిన ప్రేమతో స్నేహముతో భగవంతుని అనుభవించటము గాని యివి భక్తి అని కొన్ని విధములైన లౌకిక ప్రవృత్తివల్ల వాటిని భావిస్తూ వస్తున్నారు.

వైదిక సాంప్రదాయముగా దీనిని అనుభవిస్తూ వస్తున్నారు. ఆచరిస్తూ వస్తున్నారు. కానీ యిది నిజమైన భక్తికి యేమాత్రము సంబంధము కాదు.

నిజమైన భక్తి మనము గుర్తించవలెనన్న భగవంతుని యొక్క అంశమే జీవాత్మ అనే తత్వాన్ని గాఢముగా విశ్వసించినప్పుడే యీ భక్తి యొక్క విషయము గుర్తించటానికి వీలవుతుంది. భగవంతుడు బింబము, భక్తుడు ప్రతిబింబము. పరమాత్మ యొక్క అంశమే జీవుడనే సత్యాన్ని ప్రప్రథమములో మనము గుర్తించవలె. భగవంతుడు వేరు, భక్తుడు వేరు అనే భావము వుండినంత వరకు యిది భక్తి అనిపించుకోదు. ఇట్టి బేధము వుండినంత వరకు కూడను భగవంతుని యితను శాశ్వతముగా కొలచలేరు. అందువలననే భక్తులు కొంతకాలము భజనలు, ధ్యానములు, జపములు, యోగములు చేసి, క్రమక్రమేణా ఆ భక్తి ప్రపత్తులు సన్నగిల్లుతూ కడపటికి విశ్వాసమునే కోల్పోతూ వస్తున్నారు. కారణము భగవంతుడు వేరు నేను వేరు అనే బేధ భావమే దీనికి మూలకారణము. ఇట్టి బేధము వుండిన వ్యక్తి భక్తుడు కానేరడు. అగ్నినుండి వెలువడిన అగ్నికణములు అగ్నికంటె వేరు కాదని గుర్తించాలి. అగ్నికి యే విధముగా దహనశక్తి తేజస్సు వున్నదో ఆ శక్తులు యీ విస్ఫులింగమునకు కూడా వున్నవి. కనుక భగవంతుని యొక్క అంశమైన భక్తుని యందు కూడను భగవంతుని యొక్క స్వభావము మైన సత్ చిత్ ఆనందములు కూడను అతని యందు ఆవిర్భవించి వుండాలి. భగవంతుడు ప్రేమ స్వరూపుడు. కనుక తన ప్రతిబింబమైన భక్తుని యందు కూడను యీ ప్రేమ స్వభావమై వుంటుండాది. అయితే యిట్టి ప్రతిబింబమైన, అంశమైన భక్తుని యందు యిట్టి ప్రేమనే నిరంతరము అనుభవిస్తూ వుండాలి కాని యీ క్రోధము, ద్వేషము, అసూయ, డంభము, అహంకారము యిలాంటి దుర్గుణములు ప్రవేశించుటకు వీలు యెక్కడ వున్నది అని మనలో సందేహము కలుగవచ్చు. అయితే యీ జీవుని యందు వున్న ప్రేమ బహిర్ముఖమైన విషయములందు ప్రవేశించటంచేత ప్రేమ హృదయము మాలిన్యమవుతున్నది. ఈ మలినమైన హృదయమందు భగవత్ ముద్ర యిందులో స్పష్టముగా గోచరించుటకు వీలుకాదు. ఈ ప్రతిబింబమైన భక్తుని ప్రేమ సర్వవ్యాపకత్వాన్ని, సర్వజ్ఞత్వాన్ని, సర్వశక్తత్వాన్ని గుర్తించినప్పుడే యీ యొక్క భగవత్ తత్వము తనయందు సుస్పష్టము గా గుర్తించుటకు వీలవుతుంది. తనయందు దైవత్వము వుండినప్పటికిని తాను గుర్తించుకోలేని అశక్తుడై పోతున్నాడు. కారణము భిన్నత్వమే. ఫలములోని మధురరసము తనను తాను యెరుగునా? పుష్పములోని మకరందము తీగ అనుభవించునా? గ్రంధాలోన్ని మధుర రసం పుస్తక మనుభవించునా? పండు వృక్షమునందే పుట్టినది. కాని ఆ పండు యొక్క మాధుర్యము వృక్షము యేమాత్రము యెరుగలేదు. పుష్పాలలో పవిత్రమైన మకరందము వున్నటి కానీ తీగలు అనుభవింపలేవు.

తరువ తరువ పుట్టు తరువున అనలంబు
తరువ తరువ బుట్టు దధిని ఘృతము
తరువ తరువ బుట్టు తనువున తత్వంబు

పాలలో వెన్న వుంటున్నది గాని యీపాలను మథించినప్పుడే యీవెన్న మనకు సాక్షాత్కరిస్తుంది. ఈపాలను మథించక అందులో వున్న వెన్న మనకు కనుపించదు. అదే విధముగనే మానవుని యందు పవిత్రమైన దివ్యత్వము వుంటున్నది. దానిని విచారణద్వారా, సాధనద్వారా, పవిత్రమైన ప్రేమద్వారా మనము ఆవిర్భవింప చేసుకోవాలి.

మనము దైవాంశమన్న సత్యాన్ని చక్కగా గుర్తించినప్పుడే భక్తియొక్క అంతరార్థము మనము చక్కగా గుర్తించటానికి వీలవుతుంది. అట్టి సంబంధములేక దైవముతో మనము వేరైన వారుగా భావించినంత కాలము ఎన్ని విధములైన సాధనలు సల్పినప్పటికిని యిందులో యేమాత్రము దివ్యమైన ఆనందమును మనము అనుభవించలేము. కనుక సన్నికర్ష మనే యీ యొక్క భక్తిని ప్రప్రథమములో పెద్దలను చూచి గౌరవించటము వారిని అన్నివిధములా ప్రేమించటము, వారికి స్వాగతములు పలకటము యిలాంటి పవిత్రమైన వినయవిధేయతలు ప్రకటించాలి. మనతో సమానులను చూచినప్పుడు వారిని ప్రేమించాలి. వారితో స్నేహము గావించుకోవాలి. మనకంటె చిన్నవారిని చూచిన దయతో కరుణతో వారిని అన్నివిధములుగా ఆదరించాలి. ఈ విధముగా వారిని ఆదరించినప్పుడే మనలో వుండిన దివ్యత్వాన్ని మనము చక్కగా గుర్తించుకున్న వారమవుతాము. ఇట్టి విచక్షణా జ్ఞానమనే దానిని మనము పెంపొందింప చేసుకోవాలి. అప్పుడే మనయందు వున్న దివ్యత్వము మనము కొంతవరకు పోషించుకున్న వారము కాగలము. మనయందు మాత్రమే కాక సర్వత్ర దైవత్వము వున్నదనే సత్యాన్ని కూడను మనము గుర్తించాలి. దైవము యొక్క సర్వజ్ఞత్వాన్ని మనము ప్రకటించాలి. ఈ విధమైన దివ్యత్వాన్ని అనుభవించి, ఆనందించి ప్రపంచమునకు అందించినవారే గోపగోపాలురు. ఈ గోపికలు, గోపబాలురు భగవంతుని యొక్క దివ్యత్వాన్ని అనుభవించి ఎన్నియోవిధముల వారు ఆనందించి ఆ ఆనందాన్ని లోకానికి అందిస్తూ వచ్చారు. వారు నిరంతరము భక్తినే కావాలని ఆశిస్తూ వచ్చారు. ముక్తి కంటె భక్తి గొప్పదని వారు విశ్వసిస్తూ వచ్చారు. ప్రేమ చాలా మధురమైనది. అది దివ్యమైనది. అదే అమృతమైనది. అట్టి అమృతత్వాన్ని మనము ఆనందముగా అనుభవించినప్పుడే మనము అమరత్వమును పొందగలమనే విశ్వాసము వారిది. అట్టి ప్రేమ, అట్టి మాధుర్యము ఒక భక్తి యందు మాత్రమే వుంటున్నది. ఇట్టి భక్తిని మనము అనుభవించుటకు యిట్టిసాధనలు మనము చేయనక్కరలేదు. ఎట్టిశ్రమలను మనము అనుభవించ నక్కరలేదు. కర్మ, జ్ఞాన, యోగాదులకు అనేక విధమైన శ్రమలు మనము అనుభవించ వలసి వస్తుంది. లోక కళ్యాణార్థమై, యిహపరముల నిమిత్తమై

427088604

స్వసుఖ నిమిత్తమై అనేక విధములైన యజ్ఞయాగాది క్రతువుల నాచరించి దాన ధర్మ తపస్సాదులను కూడను ఆచరించి, దైవత్వమును పొందుటకు ప్రయత్నిస్తూ వచ్చారు. కాని యజ్ఞయాగాది క్రతువుల నాచరించుటము కాని, దాన ధర్మాది తపస్సులు ఆచరించుటంగాని యిది మానవులకు సాధ్యమయ్యేది కాదు. దీనినే కర్మమార్గము అన్నారు.

నిత్యానిత్య విషయ పరిశీలన సల్పి, సర్వత్ర వుండిన దైవత్వము ఒక్కటే. అనే దానిని గుర్తించి, నిత్యానిత్య విషయ పరిశీలన సలిపి, యిట్టి అనిత్యమైన జగత్తునందు అనగా సంసారమునందు బంధితుడు కాకుండా తప్పించుకొనుటకు ప్రయత్నించు వాడే జ్ఞాని అని. ఇంద్రియములను నిగ్రహించి, కఠినమైన సాధనలు సల్పి, ఏకత్వాన్ని అనుభవించి, దివ్యత్వమును గుర్తించటమే యోగసాధన అని. ఈ విధముగా కఠినమైన యింద్రియ నిగ్రహము సులభమైనది కాదు. దీనినే పతంజలి యోగశ్చిత్త వృత్తి నిరోధకః అన్నాడు. ఒక్క క్షణమైనా మన యింద్రియములను మనము నిగ్రహించుకోలేని వారము శాశ్వతముగా మనము నిగ్రహించుకోటము యిది యింత కఠినమైన పని. ఇది చెప్పుట సులభమే గాని చేయుట కష్టము. కనుక యీ యోగమార్గము గానీ, యీ కర్మమార్గము గానీ, యీ జ్ఞానమార్గము గాని సామాన్య మానవులకు యిది అసాధ్యమైనది. కులమత భేదములు లేక వయో భేదము లేక, ఏ విధమైన నిష్ఠలు లేక కఠినమైన సాధనలు సల్పక, అతి సులభమైన మార్గములో భగవంతుని పొందుటకు భక్తిమార్గము ఒక్కటే పవిత్రమైన మార్గము. కనుక నిరంతరము కూడను భగవంతుని పొంది వుండుటమే అమృతత్వమని ప్రపంచమునకు చాటుతూ వచ్చారు. జలము లేక యే విధముగా మత్స్యములు జీవించలేవో దైవము లేక భక్తుడు జీవించలేడు. ఒక్క క్షణమైనా కూడను భగవంతుని వదలి వుండలేడు. ఇదియే అవినాభావ సంబంధమనే సత్యాన్ని గోపికలు చాటుతూ వచ్చారు. కనుకనే ఆనాటినుండి గోపికలు దైవత్వము యొక్క ఏకత్వాన్ని అనుభవించే నిమిత్తమై అనేక విధములైన శ్రమలకు ఓర్చుకున్నారు. దీనినే సాధ్యభక్తి అని చెప్పుతూ వచ్చారు. దీనినే పరమ భక్తి అని కూడా అన్నారు. దీనినే అనన్యభక్తి అని కూడ పిల్చారు. ఎక్కడ మనకు పరిపూర్ణమైన విశ్వాస ముండునో అక్కడే ప్రేమ అభివృద్ధి అవుతుంది. ఎక్కడ ప్రేమ వుండునో అక్కడే శ్రద్ధ కూడను అభివృద్ధి పొందుతుంది. ఎక్కడ శ్రద్ధ వుండునో అక్కడే మనకు జ్ఞానము లభిస్తుంది. జ్ఞానము లభించినప్పుడే సాధనలు సలుపుతాము. సాధన సల్పిన తరువాతనే సాధ్యము యేర్పడుతుంది. కనుక సాధ్యభక్తికి మూలాధారము విశ్వాసము. కనుక విశ్వాసము ద్వారానే మనము ప్రేమను అభివృద్ధి పరచుకోవాలి. కనుకనే మన యొక్క ప్రేమ విశ్వాసములు రెండు లేక దైవత్వమును మనము యేనాటికి అనుభవించలేము, తెలుసుకోలేము.

రాత్రింబవలు యే విధమైన అవస్థలకైనా వారు యేమాత్రము వెరువక దివ్యత్వమైన కృష్ణుని పొందాలని గోపికలు, గోపాలురులు పరిపరి విధములుగా పరితపించారు. మ

427088605

ధుర మోహన మురళీ నాదము విన్నంత మాత్రమున వారు మైమరచి, ప్రేమోన్మత్తులై, ఉన్మత్తులై అడవులంతా తిరిగారు. అర్ధరాత్రి సమయమునందు కూడను తమలో తాము ఆ మురళీనాదమును కేవలము భ్రమతో అనుభవించుటము చేతనే కృష్ణుడు వూదుచున్నాడనే భావము వారిలో ఆవిర్భవించినప్పుడు భవనములు వదలి ఉద్యానవనములందు ప్రవేశిస్తూ వచ్చారు. అర్ధరాత్రి సమయములో బృందావనమున కృష్ణుడు యెక్కడ కనుపిస్తాడు. వారి హృదయము అందుండిన కృష్ణుడే వారి ప్రతిబింబించి యీ విధమైన మధురగానము వినిపిస్తూ వచ్చాడు. ప్రతి వృక్షమునందు, ప్రతి పువ్వునందు ప్రతి మొక్కయందు కృష్ణుడు వున్నాడో యేమో ఆ వేదనలో వారు విచారణ సలుపుతూ వచ్చారు. కానీ వారు ఎప్పుడైనా కృష్ణుని చూచారో లేదో అనే సందేహములో ఆ మొక్కలను ఆ పుష్పములకు కృష్ణుని వర్ణిస్తూ అలాంటి వాడు యిలాంటివాడు అని చెబుతూ వచ్చారు.

నల్లనివాడు పద్మనయనంబులవాడు కృపారసంబు పై
జల్లెడివాడు మౌళి పరిసర్పిత ఫించమువాడు నవ్వురా
జిల్లెడు మోమువాడొకడు చెల్వల మానధనంబు దోచెనో
మల్లియలార! మీ పొదల మాటున లేడు గదమ్మ చెప్పరే!

ఈ విధముగా వారి యొక్క పరితాపము, సర్వవ్యాపకత్వాన్ని ప్రపంచమునకు చాటుతూ వచ్చిందేగాని తమయందు లేడు ఏ పొదలయందో వున్నాడని అజ్ఞానములో వెదకటము గోపికల యొక్క స్వభావము కాదు. గోపికల యొక్క భక్తి ప్రపత్తులు ఒక్క కృష్ణునికి తప్ప అన్యులకు యేమాత్రము తెలియదు.

ఒకానొక సమయములోపల నేను పండితుడనే అహంకారము చేత ఉద్ధవుడు వ్రేపల్లెలో ప్రవేశించి గోపికలకు యేదో ఒక యోగము బోధిస్తానని ప్రచారము చేస్తూ వచ్చాడు. గోపికలు చేరారు. ఏ యోగము చెప్పుతారో మా వియోగమునకు యేమాత్రము కూడను అడ్డు లేకుండా నిరంతరము కృష్ణునితో సంయోగమయ్యే యోగమేమైనా చెబుతాడని ఆశతో పరుగెత్తి వచ్చారు. అందులో ఒక గోపిక ఉద్ధవుని ప్రశ్నించింది. అయ్యా! మహానుభావా మీ వేవరో మాకు అక్కర లేదు. కానీ మీ ఉపదేశము యేమిటో మాకు సంయోగము కలిపిస్తాయా, మాకు వియోగము కలిగిస్తాయా మొట్టమొదట దానిని తెలుపమంది. భగవంతుని తెలిపే యోగము మీకు తెలుపటానికి వచ్చానని చెప్పాడు. మీ యోగము మాకు అక్కర లేదు. మాకు యీ ప్రపంచము, యీ భోగము అక్కర లేదు. కృష్ణుని యొక్క సంయోగము మాకు కావాలన్నారు. నిరంతరము కృష్ణుని యొక్క వేణునాదము మా చెవులయందు నిండి వుంటున్నది. ఇంకొక శబ్దము మా కర్ణరంధ్రముల ద్వారా చేరటానికి అవకాశము లేదు. మా కన్నులనిండా ఆ సుందరమైన కృష్ణ విగ్రహము నిండి వుంటున్నది. తేజరిల్లుతూ వుంటుండది. ప్రకాశిస్తూ వుంటుండది.

427088606

కనుక యీ కన్నులు మరొక వస్తువును చూడ లేవు. నిరంతరము అమృతమధురమైన కృష్ణనామము మా నాలికపైన నాట్యమాడుతూ వున్నది. కనుక యింకొక పద్మము యీ నాలిక పుచ్ఛరించలేదు. మధురాతి మధురమైన కృష్ణ ప్రేమ లోపల మా యొక్క మనసులు నిండి వుంటున్నాయి. కనుక హృదయ మంతయు నీయొక్క మధుర నాదము లోపల, మధుర ప్రేమ లోపల, మధుర కీర్తన లోపల, మధుర శ్రవణము లోపల మునిగి వున్న యీ గోపికలకు మరొక యోగము అక్కర లేదనింది. ఈ మాటలు విన్నంత మాత్రమునే ఉద్ధవునికి చాలా ఆనందము కల్గింది. ఈ భగవత్ తత్వము నేది విద్యల వల్ల కానీ, పాండిత్యము వల్లగానీ, తెలివి తేటల వల్లగానీ లభించేది కాదు అని తనలో తాను యోచించు కున్నాడు. ఇది కేవలము ఒక భగవత్ ప్రేమతో మాత్రమే పొందుటకు సాధ్యమవుతుందని తానునశ్చయించు కున్నాడు. ఈ భావములను తనలో తాను గుర్తించుకొని యీ గోపికల యొక్క భక్తి ప్రపత్తులను యింతనో వర్ణించుకున్నాడు.

మరొక ప్రశ్న వేశాడు యీ ఉద్ధవుడు. మీరు పుష్పములను ప్రశ్నిస్తున్నారు. మొక్కలను విచారిస్తున్నారు. పొదలంతా మీరు వెతుకుతున్నారు. ఏ రీతిగా మీరు కృష్ణుని యొక్క సంబంధ బాంధవ్యములను కలిగి వుండాలని మీరు ఆశిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వమే భగవంతుని యొక్క స్వరూపము. కొండలు, అడవులు, వృక్షములు అన్నియు కూడను భగవంతుని యొక్క ఆకారములే. ఏకోహం బహుస్యాం అని భగవంతుని యొక్క సంకల్పముల చేతనే సర్వస్వము ఆవిర్భవించింది. అటువంటి ప్రతి వస్తువు నందును, ప్రతి అణువునందును మా పరమాత్మను మేము పొందాలి అనే ఆశను వారు వెలుబుచ్చుతూ వచ్చారు గోపికలు. అలాంటి తత్త్వము లోపల భగవంతుని అనుభవించే టింట్లో యేకత్వమును పొందాలని వారు ఆశించారు.

వృక్షంబువైనీవు వర్ధిల్లు చుండిన
వల్లికన్నై నేను అల్లుకొందు
పుష్పంబువై నీవు పాలు పొందు చుండిన
తుమ్మెదనై నేను తిరుగుచుందు
అనంత ఆకాశమే నీవైన
చిన్ని చుక్కగ నేను చెలగుచుందు
నిండు సముద్రుడే నీవై యుండిన
వాహినిరూపైనేను ఐక్యమగుదు.
మేరు పర్వత భవ్యమేదిని నీవైన
సెలయేటినై నేను చెంగుచుందు

ఏదోవిధముగా కృష్ణునితో మేము చేరిపోవాలి. కృష్ణునితో చేరివుండటమే మా యొక్క అమృత

427088607

త్వము. కృష్ణునితో చేరి వుండటమే మా ముక్తి తత్వము. మేము ఎడబాటును, ఏ క్షణమందు కూడను ఆశించము. కారణము అతని యొక్క ప్రతిబింబములమే మేము. దీనిని పురస్కరించుకొనియే వేదములు తత్వమసి, ప్రజ్ఞానం బ్రహ్మ, అయమాత్మా బ్రహ్మ, అహం బ్రహ్మాస్మి అనే మహావాక్యములు నిరూపిస్తూ వచ్చినాయి. ఈ మహావాక్యములన్నీ కూడను తానే యిది యిదియే తాను అనే యేకత్వాన్ని నిరూపిస్తూ వచ్చాయి.

అసలు యేకత్వమును అర్థము చేసుకొనలేని మానవత్వమును యీనాడు భిన్నత్వమును అభివృద్ధి పరచుకొని దైవత్వమును విస్మరించి, జీవతత్వములో అనేక రకములైన కష్టములకు గురౌతున్నారు. మృగములందు, పశుపక్ష్యాదులందు దైవత్వమనేది గోచరిస్తూ వుండాది. ప్రతి అణువునందును, ప్రతి క్రిమికీటకాదులయందు దైవత్వము వుంటుండాది. చీమయందు బ్రహ్మయందు వుంటుండాదని త్యాగరాజు వర్ణించాడు. కాని యిట్టి పవిత్రమైన యేకత్వమును మనము అనుభవించటము లేదు. మాటలలో మాత్రమే వల్లించుచున్నాము కాని క్రియాచరణలో శూన్యులై పోతున్నాము. అందువలన మన జీవితము అనేక విధములైన సమస్యలతో కూడి వుంటున్నాది. విశ్వాసము గాఢముగా లేదు. అవసరమొచ్చినప్పుడు మాత్రమే దైవము మనకు కావాలి. అవసరము తీరిన తరువాత దైవము మనకు అక్కరలేదు. ఇది కేవలము ఆకలైన సమయములో అన్నము తిన్నట్లుగా వుంటుంది. ఈ ఆకలి తిన్నంత మాత్రమున తీరేది కాదు. జీవించినంతకాలము ఆకలి వుంటుంది. కనుక యిదే విధముగనే పునరపి జననం పునరపి మరణం. యీ విధముగా జనన మరణముల మధ్య మన జీవితమును అంకితము గావించుకున్న జనన మరణములకు అతీతమైన అమృతత్వాన్ని పొందే దెప్పుడు. కనుక యీనాడు మనము గుర్తించవలసిన విషయము దైవత్వమునకు జీవత్వమునకును యేకత్వమనేది వున్నది అనే సత్యాన్ని గుర్తించాలి. ఈ సత్యాన్ని మనము విశ్వసించక, యీ సత్యాన్ని మనము ఆచరించక యెన్ని విధములైన సాధనలు సల్పినప్పటికిని మనము పొందవలసిన గమ్యమును పొందలేము. సర్వస్వము మనయందే వుంటుండి కూడను మరొక ప్రదేశమునందు వెదకటానికి ప్రయత్నించుకోటము అజ్ఞానమునకు ప్రథమ లక్షణము. పెరటియందు కామధేనువునుంచుకొని ప్రక్కయింటికి పాలకోసం వెళ్లటము యెంత వెర్రితనము. కామధేనువు యొక్క తత్వము గుర్తించలేని వాడే యీ విధమైన చేష్టలకు పూనుకుంటాడు.

ఇంటింటయందు జ్యోతి వెలుగుచునుండ
పొరుగింటికి అగ్గికి అరుగనేల

ఆ దివ్య జ్యోతి, ఆ పరంజ్యోతి, ఆ అఖండ జ్యోతి, ఆ అద్వైత జ్యోతి మనయందే వుంటుండగా యేదో అల్పమైన జ్యోతుల కోసము ఆశ్రయించి చేతులు చాచి మన జీవితమును అంకితము గావిస్తు

427088608

జ్ఞానము. ఇదే పెద్ద అజ్ఞానము.

కనుకనే దైవత్వమనేది మన హృదయస్థాయిలో వుంటుండాది. ఇట్టిదైవత్వము ఒక్క కృష్ణ తత్వమన్నారు. కేశవాయనమః, నారాయణాయనమః, మాధవాయనమః మధుసూధనాయనమః అనే యీ నామము లన్నింటి యందు కృష్ణనామము పరిపూర్ణ అవతార తత్వము అని కూడను యిందులో నిర్ణయము చేస్తూ వచ్చింది. కృష్ణుడు పరిపూర్ణస్వరూపుడు, పరిపూర్ణ అవతారము అనింది. దీనికి కారణము యేమిటి? అవతారములన్నియు ఒక్కటే అయినప్పటికి యీ కృష్ణావతారము మాత్రము పరిపూర్ణావతారము అనటంలో దీనిలో వున్న విశిష్టత యేమిటి? యిది పూర్ణావతారమని, యిది అర్థావతారమని, కాలావతారమని అవతారములలో యీ భేదములు లేవు. ఆ కాలానుగుణ్యముగా, ఆ దేశ పాత్రల ననుసరించి, ఆ పరిస్థితులను స్థితిగతులను పురస్కరించుకొని అవతారము యొక్క తత్వము కొన్నింటిని మాత్రమే ప్రకటిస్తుంది. పూర్ణమదం, పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే అని అన్నీ పూర్ణత్వమే. మనము కేవలము క్వాంటిటీని చూచి చిన్నది పెద్దది అని భావిస్తున్నాము. ఇక్కడ క్వాలిటీ దాని యొక్క పూర్ణత్వము మనము విచారించాలి. అదే విధముగనే దైవత్వము అన్ని అవతారములందు కూడను పూర్ణత్వముగానే వుంటుంది. అయితే కొన్ని కొన్ని సందర్భముల యందు గుణనామములు పురస్కరించుకొని దీనికి అనేకరకములైన అర్థములు కల్పిస్తూ వచ్చారు మహా పండితులు. ఇక్కడ కృష్ణకి అని ఒక పదము వున్నది. కర్షణా ఇతి కృష్ణ కాని యిందులో మరికొన్ని పేర్లు కూడా వుంటున్నాయి. క,ర,ష,ణ,అ యీ ఐదు అక్షరములలో అనంతమైన దివ్యత్వము కూడి వుంటుండాది. క అనేదాని అంతరార్థము మనము గుర్తించాలి. క అనగా కమలాకాంతుడు. ఈ కమలాకాంతుడు కాకుండా కమలేశ్వరుడు, కమలగర్భుడు అనగా సూర్యోదయమైన తక్షణమే కమలములు విచ్చుకుంటాయి. దీని వలన కమలబాంధవుడని కూడను వుంటుండాది. అనగా దైవత్వమనేది మనలో ఆవిర్భవించిన తక్షణమే హృదయ కమలము వికసిస్తుంది. కనుక కకారమనేది వికసింప జేసే సూర్య తత్వముగా తీసుకున్నారు. ర అనగా రమింప జేసేది రామ తత్వముగా తీసుకున్నారు. ష అనగా షడ్గుణైశ్వర్యసంపన్నుడైన విష్ణుతత్వముగా భావిస్తూ వచ్చారు. ణ అనేది నరసింహావతారముగా భావిస్తూ వచ్చారు. అనగా నరుడు, మృగము రెండింటి యొక్క ఏకత్వముగా భావిస్తూ వచ్చారు. అ అనగా అక్షర స్వరూపుడైనవాడు, క్షయము లేనటువంటి వాడు. కనుక యిలాంటి అక్షర అర్థములను మాత్రమే పురస్కరించుకొని దైవత్వము యీ పరిపూర్ణత్వముతో కూడినదని కృష్ణావతారమని భావిస్తూ వచ్చారు.

మరికొంతమంది కృష్ణ అనేది ఆనంద తత్వముగా తీసుకుంటూ వచ్చారు. సత్, చిత్, ఆనందస్వరూపుడు అన్నారు. కృష్ణ అనగా నల్లని వాడని అర్థము. అజ్ఞానమును పరి

4270886O9

హారము గావించే సత్ చిత్ ఆనంద స్వరూపుడే కృష్ణుడని. కనుక పేర్లకు ఎన్ని అర్థములైనా మనము తీయవచ్చు. పేర్లు పెట్టిన వేగాని పుట్టినవి గావు. కనుక దైవత్వము సర్వత్రా, సర్వకాలములందు యేకత్వము తో నుండిన పూర్ణత్వమే. కేవలము మానవులు వారివారి తెలివి తేటలను, భక్తి ప్రపత్తులను ఆశ్రయము చేసుకొని తద్వారా భగవంతుని వర్ణిస్తూ వచ్చారు. ఎన్ని విధములు గా వర్ణనలు గావించినప్పటికిని అవి వారి యొక్క అభిరుచులు మాత్రమేగాని దైవము యొక్క నిజ తత్వములు కాదు. సముద్రములో అనంతమైన జలము వుంటుండాది. ఎవరెవరెంతెంత పాత్రను తీసుకుపోతారో ఆపాత్రకు మాత్రమే ఆనీరును తీసుకు రాగలరు. అదే విధముగా భక్తులు, పండితులు, దాసులు యిలాంటివారు వారివారి భావోద్రేకముల చేత భగవంతుని పవిత్రమైన గమ్యములను, కొన్ని విధములైన మర్మములను, దివ్యమైన రహస్యములను భావించుకుంటూ వచ్చారు. ఆకాశములో ఎన్నో పక్షులు యెగురుతూ వుంటాయి. వాటి వాటి రెక్కల బలమును పురస్కరించుకొని ఆస్థాయికి పోయి ఎగురుతూ వుంటాయి. తిరిగి మరి క్రిందకూ వచ్చి పడుతూ వుంటాయి. కనుక వారి యీ పాండిత్యము చేతను, విద్యాకుశలత చేతను దైవత్వమును అనేకరకములుగా వర్ణిస్తూ రావచ్చును. ఇది కేవలము వారి భావరాగములే కాని భగవంతుని యొక్క తత్వములు నిజముగా కాదు. భగవంతుని వర్ణించటము ఎవరితరము కాదు. మరి ఉపండితులే చెబుతున్నారు యతోవాచా నివర్తంతే అప్రాప్యమనసాసహ మనస్సునకు గాని వాక్కునకు గాని సాధ్యము కాని తత్వము నీవని తిరిగి వారే వర్ణిస్తూ వుంటారు. కనుక దైవత్వమును మనము ప్రత్యేకమైన దివ్యత్వముగా భావించకానకుండా మానవత్వము దైవత్వముతో వేరైనదిగా మనము విశ్వసించక దైవత్వము, మానవత్వము యేకత్వముతో కూడిన బింబప్రతిబింబములనే సత్యాన్ని మనము గుర్తించాలి.

ఒక చిన్న ఉదాహరణము. ఒక గింజ వుంటుండాది. ఆగింజ రెండు బద్దలుగా వుంటుండాది. రెండు బద్దలు చేరినప్పుడే యిది మొక్కగా తయారౌతుంది. ఇందులో యే బద్ద విడి విడిగా అయినప్పటికిని యిది మొక్కగా రాదు. అందుకోసమనే జీవాత్మ, పరమాత్మ అనే రెండు బద్దలు చేరినప్పుడే సృష్టి అనే వృక్షము యేర్పడుతూ వుంటున్నది. కనుక భక్తుడు లేక భగవంతుడు లేడు భగవంతుడు లేక భక్తుడు లేడు. భగవంతుడు యేవిధముగా భక్తులను సృష్టిస్తున్నాడో భక్తుడు కూడను భగవంతుని ఆవిధముగా సృష్టించాలి. దీనినే ధ్యానము అని పేరుపెట్టుకుంటూ వచ్చారు. అనగా తనయందు ఆభగవంతుని రూపనామములు చిత్రించుకుంటూ తనలో తాను భావించుకుంటూ అనేకరకములుగా ఆరూపాన్ని సాక్షాత్కరింప చేసుకోటానికి తగిన కృషి చేయటం. కనుక దైవత్వమే కేవలము సృష్టికర్త అని చెప్పుటకు వీలు కాదు. దైవత్వాన్ని కూడను సృష్టింప జేసే మానవత్వము పవిత్రమైనది. అందువలననే జంతూనాం

427088610

నర జన్మ దుర్లభమ్ అన్నారు. మానవ జన్మము చాలా దుర్లభమైనది అన్నారు. ఈ పదాన్ని ఎక్కడో ఒక
కుక్క వినిందట పాపం. ఏమిటి జంతూనాం నర జన్మ దుర్లభమ్ అని. మా జంతువుల కంటె మానవు
డు యెంత గొప్పవాడు, ఎట్లా గొప్పవాడు. కాదు కాదు మేమే గొప్పవారమన్నారు. కారణమేమనగా ప
ట్టెడన్నము కోసమని వారి కొంపను కాచుకుంటూ, వారి చుట్టూ తిరుగుతూ వారు కొట్టినా తిట్టినా
వారు పిలిచిన తక్షణమే తోకలనాడించుకుంటూ వెంట పోతున్నాము. యీ కృతజ్ఞత మానవు
నికి వుందా? భగవంతుని తిండి తింటున్నారు. భగవంతుడిచ్చిన జలమును త్రాగుతున్నారు.
భగవంతుడిచ్చిన చల్లనిగాలి పీలుస్తున్నారు. సర్వము భగవంతుని యొక్క ప్రసాదమే. దానిని అను
భవిస్తూ భగవంతుని మరచిపోతున్నారు కృతఘ్నులై. ఉపకారము చేసిన భగవంతునికే అపకారము తల
పెడుతున్నారు. మాకైనా కృతజ్ఞత వుంది, మీరు కృతఘ్నులుగా తయారౌతున్నారు. కాబట్టి మాకంటె మీరు ఎ
ట్లా గొప్పవారు. మా యజమానులు మమ్ములను అనేకరకములుగా హింసించినప్పటికిని ఆ కృతజ్ఞత చేత
నా పేరు పిలిచిన తక్షణమే తోక ఆడించుకొనుచు అతనికి వినయ విధేయతలను అందిస్తున్నాను. కానీ
మానవుడు మా పేరు విన్నంత మాత్రమున ఛీ ఛీ ఛీ అని దూరము కొడుతున్నారు. కనుక మానవుని ఛీ
ఛీ ఛీ అని దూరము చెయ్యాలి అంతే కాని మమ్ములని చేయటానికి వీలులేదు. మేము అబద్ధాలు
ఆడటం లేదు. అన్యాయములు సలపటం లేదు. అక్రమములో ప్రవేశించటం లేదు. మాకు దురాశ
అంతకంటె లేదు. ఇలాంటి త్యాగమయమైన మా జీవితానికి మమ్ము చులకనగా భావించటానికి
బుద్ధి మానవత్వానికి తీరని లోటు అని అనుకున్నాయి. ఎన్ని చదువులు చదివి యేమి ప్రయోజనము
ఎన్ని పదవులు వుండి యేమి ప్రయోజనము. ఎంత తెలివి తేటలు వుండి ఏమి ప్రయోజనము. మాకు
న్న కృతజ్ఞత మీకు లేకుండా పోతున్నది. కనుక జంతూనాం నర జన్మ దుర్లభం అని ఎందుకు జం
తూనాం శునక జన్మ దుర్లభం అని చెప్పు.

కనుక యీనాడు కుక్కలకంటె హీనమై పోతున్నారు మానవులు. స్వార్థము
ఆడంబరము. ఇలాంటి వారు భక్తులము, భక్తులము అంటే భక్తులు యెట్లా అవుతారు. నీ స్వార్థము, స్వ
ప్రయోజన నిమిత్తమై నీవు ఆచరిస్తున్నావే కాని దైవానుగ్రహము కోసమని, దైవానందము నిమిత్తమై
నీవు ఆచరించటం లేదు. నీవు దైవాంశమను తత్త్వము నీవు గాఢముగా విశ్వసించినప్పుడు యీ స్వా
ర్థము, స్వప్రయోజనము త్రుటింతావు. దేహము ఒక రథము. ఆత్మ రథికుడు. ఈ రెండింటి యొక్క
యేకత్వమును మనము అనుభవించాలి. మానవుని యందు అనేకరకములైన భేదములుండవ
చ్చు. ఇంత సృష్టి లోపల యే యిద్దరు మానవులు సమానముగా కనుపించువారు లేరు. ఏదో కొన్నింటి
యందు భేదములు కనిపిస్తూనే వున్నాయి. కవల బిడ్డలయందు కూడను భేదములు కనుపిస్తున్నాయి.
ఈ భేదములు అభివృద్ధి పరచువారు లోకములో కొల్లలు కలరు. కాని అన్నింటి యందు వున్న యేక
త్వమును నిరూపించేవాడు ఒక్కడు చాలు మనకు. ఆహార నిద్ర భయ మైథునాదులయందు

సర్వులు సమానమే. జనన మరణాములందు సర్వులు సమానమే. కోటీశ్వరుడుగాని, కూటిపేదగాని అందరి యందు వున్న ఆత్మతత్వము ఒక్కటే. బైరాగి శాస్త్రి చెప్పాడు. అనేక పాత్రల లోపల చంద్రుని యొక్క ప్రతిబింబము కనుపిస్తూ వుంటుండాది. కాని అది ప్రతిబింబమే. ఈ ప్రతిబింబము యెక్కడ పోయి చేరుతుండాది. బింబములోనే చేరుతుండాది. అదేవిధముగనే యీ యొక్క దేహములన్ని కూడను కొన్ని పాత్రల వంటివి. ఈ పాత్రల యొక్క ప్రమాణములు ప్రత్యేకముగా వుండవచ్చును. కాని అన్నింటి యందును ప్రతిబింబించేది ఆత్మ ఒక్కటే. అట్టి యేకత్వమైన ఆత్మతత్వాన్ని మనము అభివృద్ధి పరచుకోవాలి. దానిని మనము అభివృద్ధి పరచుకోకుండా నీ యొక్క అహంకారముచేత, నీ పదవులు నీ విద్యలు, నీ అధికారములు యివా నీవు యోచించవలసినవి. ఇవన్నియూ తుమ్మినంతలో తూలిపోవు రీతమైనది. తొల్లుల తోలు బొమ్మ అన్నారు. తోలుబొమ్మ యొక్క తత్వాన్ని నీవు ఆధారముగా తీసుకుంటున్నావు. ఇది కదలిపోయే మేఘముల వంటివి. కరిగిపోయే ఐస్ వంటిది. ఇలాంటి జీవ తత్వాన్ని నీవు సత్యముగా భావించుకొని నిత్య సత్య నిర్మలమైన ఆత్మతత్వాన్ని నీవు విస్మరిస్తున్నావు. యివి యేనాటికి నీ వెంట, జంట, యింట వుండవు. ఎప్పటికి ఏనాటికైనా కూడను మరువనిది, విడువనిది, తరగనిది ఒక్కటే అది ఆత్మతత్వము. అలాంటి నిత్యసత్యమైన దానిని ఆధారముగా చేసుకొని అసత్యము, అనిత్యము అయిన జగత్ వ్యవహారములందు మిథ్యముగా భావించుకొని జీవిత యాత్ర మనము సాగించుకోవాలి. ఈ జగత్తు శాశ్వతము కాదు. పుట్టుక పూర్వము మనకు యీ జగత్తు లేదు. మరణించిన తరువాత యీ జగత్తు లేదు. ఈ జనన మరణములకు మధ్యలో వచ్చి చేరినదే యీ జగత్తు. ఇంతే కాదు. పగటి పూట చూచిన యీ జగత్తు రాత్రి కనుపించదు. ఈ స్వప్నము లో వున్న జగత్తు పగటి యందు కనుపించదు. కనుక యీ రెండింటి యందు మిథ్యమైన సత్యాన్ని మనము గుర్తిస్తున్నాము. ఇలాంటి వచ్చేపోయే జగత్తు నిమిత్తమై మనము అనేక విధములుగా భ్రమలు పెంచుకొని మన స్వరూపమైన ఆత్మతత్వాన్ని మనము మరచిపోతున్నాము. కనుక మనము స్వస్వరూప సందర్శనమును అనుభవించటానికి తగిన కృషి చెయ్యాలి. ఈ జగత్తునందు శాశ్వతమైన ఆనందము మనకు లభించదు. దీనిపేరే అనిత్యం అసుఖం లోకం. యిలాంటి అనిత్యము, అసత్యము అయిన జగత్తునందు నిత్యసత్యమైన ఆనందమును కోరటము పెద్ద అజ్ఞానము.

మన చదువులందు, మన తెలివితేటలందు, మన ఆచరణాలందు, మన అనుష్ఠానములందు, మన ఆలోచనలందు, మన అనుభూతి యందు ఆత్మతత్వము ఒక్కటి మాత్రమే వుంటుండాది. దానిని మాత్రము మనము ఆనందముగా ఆశ్రయించినప్పుడే సర్వస్వాన్ని కూడను మనము లోబరచుకొన్నవారము అవుతాము. అప్పుడే మన యొక్క యింద్రియములు కూడను నిగ్రహించుకున్నవారము అవుతాము. ఆరు సంవత్సరముల పిల్లవాడు ప్రహ్లాదుడు. దైవత్వము తనలో

ప్రకటించటము చేత, ప్రభవించటం చేత, ప్రకాశించటం చేత తండ్రికి కూడను బుద్ధులు నేర్పే పుత్రునిగా తయారయ్యారు. శోభించటానికి వయస్సు ప్రధానము కాదు, ప్రమాణము కాదు. కులము గోత్రము మనకు ఆధారము కాదు. ధనము అవసరము లేదు.

వాల్మీకి ఎవని వంశమునందలి వాడు
నందుండు ఏ పల్లెయందు పుట్టె
ధర కుచేలుండు ఎంత ధనము కల్గియుండె.
గజరాజు యే విద్య కల్గియుండె.
వసుధ ధృవుండెంత వయసు కల్గియుండె.
శబరి యెంత శక్తి కలిగియుండె
విదురునకెంతటి వితరణమతి యుండె.
తిన్ననికెంత తెలివియుండె.

ఇదంతా కూడను దైవప్రార్థన చేతనే, దైవప్రేమ చేతనే. యీ విలువను సంపాయించుకున్నారు. కోతి కేవలము చంచలత్వానికి పుట్టినిల్లు, పెట్టిన పేరు. కాని రాములప్రైనున్న విశ్వాసమే సర్వబలము చేకూర్చే గలిగింది. హనుమంతుడు గుణవంతుడు, బలవంతుడు యిలాంటి వాడైనప్పటికిని తన బలముపైన, తన గుణముపైన తాను ఆశ్రయించక రాములపైన మాత్రమే తనయొక్క సర్వస్వాన్ని ధారపోసుకున్నాడు. ఇతను మహా గుణవంతుడు. చాలా బలవంతుడు. మహా శాంతవంతుడు కనుకనే అతనికి టైటిల్స్ అంతా వున్నాయి. అలాంటి వాడు లంకలో ప్రవేశించినప్పుడు రాక్షసులంతా ప్రశ్నిస్తారు. ఇంత చిన్న కోతి యింత పెద్ద బలముతో యిన్ని విధములతో రాక్షసులను జయిస్తున్నావు నీవెవరయ్యా అని ప్రశ్నించారు. అతను తనయొక్క బలాన్ని తన గుణాన్ని, తన శాంతమును యే మాత్రము ప్రకటించుకోలేదు. ఒక్కటి మాత్రమే చెప్పాడు. దాసోహం కోసలేంద్రస్య. రామచంద్రుని యొక్క దాసుడను అన్నాడు. ఇప్పుడు మనవారు ఎవరైనా నీవెవరయ్యా అంటే ఔ so and so అని ABC నుండి Z వరకు డిగ్రీలు చెప్పుకుంటూ వస్తాము. ఇంకా ఎన్నెన్నో చెప్పుకుంటారు. అవన్నీ చెప్పుకుంటేనేగాని అతనికి బలము రాదు. ఇవా బలాలు యివి దుర్బలాలు. దమ్మిడికి పనికి రానివి. పదవులు పోయిన తరువాత బజార్లో పెట్టి అమ్మినా కొనేవారు వుండరు. నీ నిజమైన బలము, నీ నిజమైన పదవి ఆత్మస్వరూపము. అమృతపుత్రుడను, దైవము యొక్క అంశమును అని చెప్పుకోటమే నిజమైన గౌరవము. ఇలాంటి ధైర్యసాహసాల్ని నిజతత్వాన్ని మనము గుర్తించటానికి ప్రయత్నించాలి. మన పని జరిగేనా భగవంతునికి నమస్కారము చేస్తున్నాము యిప్పుడు. మన పని విఫలమై పోయినా ఫోటోని తీసి లోపల పెట్టేస్తాము. ఈ వాంఛల నిమిత్తమై భగవంతుని సంయోగ వియోగములను అనుభవిస్తావా?

427088612

బ్రహ్మాండమంతట ప్రబలుచుండిన నీకు
ఆలయము నమర్చ అలవియగున
కోటి సూర్యుల కాంతి మేటి కల్గిన నీకు
ప్రమిద దీపమునెవరు పట్టగలరు
అజహరాదులకైన అందని వాడవు
నీరూపు కనుగొన నెవరి తరము
సర్వజీవుల యందు సంచరించెడి నీకు
సరియైన పేరిడ సాధ్యమగునా.
బ్రహ్మాండమంతయు బొజ్జలోనున్నట్టి నీకు
భక్ష్య భోజ్యము నెవరు పెట్టగలరు.

కేవలము ఒక రూపనామమునే మనము ఆధారము చేసుకుంటున్నామే గాని అది దివ్యమైన ప్రేమతత్వాన్ని గాని, ఆ సత్ చిత్ ఆనందాన్ని గానీ మనము గుర్తించుటకు ప్రయత్నించటం లేదు. కృష్ణతత్వాన్ని కూడను కంసుడు ఆ రీతిగానే భావిస్తూ వచ్చాడు. ఏదో చిన్నపిల్లవాడు. కొన్ని రకములైన శక్తులు కల్గి అనేవిధములైన మాయలు సలుపుతున్నాడు. ఇది దైవశక్తి కాదని చెప్పి వాదించాడు. ఇంక శిశుపాల దంతవక్త్రాదులు చెప్పనక్కరలేదు. ధర్మరాజు పాదపూజ చేసి రాజ్యమును పరిపాలించటానికి కృష్ణాజ్ఞను గొనుటకు ప్రయత్నించగా శిశుపాలుడు చెప్పతున్నాడు.

స్నానంబు జేయు ఆజవరాండ్ర చీరలు
కాజేసినందుకా పూజ నీకు
గొల్ల పూబోండ్లతో జల్లులాడిన వాడు
పార్థించినందుకా అర్ఘ్యమిడుట
చాలునిక కట్టిపెట్టు పంచాంగ మింక
పొగడు కొనబోకు చాలించు మాయవోరు
చాలి దినాల్కా శ్రీకృష్ణు సన్నుతింప
నూరు చాలబ్బలు చేతు....

నన్నాడు. ఇలాంటి దుర్మార్గము కూడను అనేకవిధములుగా అభివృద్ధి అవుతుంటాది. కేవలము దేహతత్వాన్ని లౌకిక సంబంధమైన జగత్ తత్వాన్ని వారు యోచిస్తూ వుంటారు. అంతర్ శక్తిని, ఆత్మతత్వాన్ని, ఆనంద స్వరూపాన్ని వారు గుర్తించటానికి తగిన శక్తిమంతులు కాలేకపోతున్నారు. ఇది యుగయుగములనుండి కూడను కొనసాగుతూ వస్తున్నది. ప్రతి అవతారమునందు కూడను ఇలాంటి ద్వంద్వములు చెక్కలవతే, రెక్కలవతె బయలుదేరుతూ వస్తున్నాయి.

కనుక కృష్ణ జన్మాష్టమి అనగా ఏదో ఒక విధమైన జ్ఞాపకార్థము మనము ఆచరించుకోటముగాని కృష్ణునికి జన్మమేలేదు. ధర్మ సంస్థాపన నిమిత్తమై అవతరిస్తాడని మనము భావిస్తున్నాము. దుష్టులను శిక్షించుటము శిష్టులను రక్షించుటము అని. కేవలము కొంతమంది విశ్వాసము మాత్రమే యిది. ధర్మ సంస్థాపన అనేది కూడ కాదు. ధర్మమంటే యే ధర్మము. ప్రాకృతమైన ధర్మసంరక్షణా కోసము వస్తున్నాడా? అట్లైతే త్రేతాయుగములో ధర్మము రక్షించినప్పుడు, ద్వాపరయుగములో యెందుకు క్షీణించి పోయింది. ద్వాపరయుగములో ధర్మము రక్షించినప్పుడు తిరిగి కలియుగములో ఎందుకు ధర్మము నశించిపోవాలి. ఇది లౌకికమైన ధర్మమునకు సంబంధించినది కాదు. ఊర్ధ్వధర్మమనేది ఒకటి వుంటున్నాది. అదే హృదయ ధర్మము. అట్టి హృదయ ధర్మము మానవునిలో దినదినమునకు క్షీణించి పోతుందాది. ఏరీతిగా క్షీణించి పోతున్నాది. మనదృష్టి బహిర్దృష్టిగా వించుకోటం చేతనే యీ విషయము లందు మాత్రమే ప్రవేశించే మనస్తత్వాన్ని మనము అభివృద్ధి పరచుకుంటున్నాము. అంతర్దృష్టిని మనము అభివృద్ధి పరచుకోవాలి. ఎంతకాలము మనము బహిర్దృష్టిని అభివృద్ధిపరచుకొందుమో పశ్యతీతి పశుః యీ బయట దృష్టి గలిగినవాడు పశువు తప్ప మనిషి కాడు అన్నారు ఎవడు అంతర్దృష్టిని అలవరచుకొనునో వాడే మానవుడు. ఎవరు ఎంత వర్ణించి నప్పటికి తనలో వున్న మంచి చెడ్డలు తనకు మాత్రమే గోచరమవుతాయి. తనకు తాను తనయొక్క ప్రవర్తన, తనయొక్క నిజతత్వము, తాను తృప్తిపడే తత్వమే నిజతత్వము. అదే selfsatisfaction. నేను మంచి గావున్నానని నీవు నోటితో చెప్పవచ్చును. కాని నీవు యెంత మంచిగా వున్నావో నీకు మాత్రమే తెలుసు. ఈ self అనగా యేమి? దేహమునకా self కాదు. అదే ఆత్మ. దేహమే నేననే selfism పోవాలి. ఆత్మనేననే selfism రావాలి. మనము యీ దేహ భ్రాంతితో కాకుండా ఆత్మ భ్రాంతితో జీవించటానికి ప్రయత్నించాలి.

మనము యిష్టాయిష్టములపైన ఆధారపడి దైవత్వాన్ని సంయోగవియోగములతో అనుభవిస్తున్నాము. పచ్చగడ్డి చేతితో చూపుతే పశువైనా పరిగెత్తి వస్తుంది. దుడుకర్ర చేతిలో తీసుకుంటె పశువైనా పరుగెత్తి పోతుంది. ఇస్తానంటే రావటము కొడతానంటె పరుగెత్తటము యివి పశులక్షణాలు. ఇచ్చినా, కొట్టినా, తిట్టినా అన్నింటికి కూడను సహించుకొని వుండేదే నిజమైన సహన ధర్మము. సహస్ర శీర్షా పురుషః సహస్రాక్షః సహస్ర పాత్. అన్ని తలలు, అన్ని కన్నులు, అన్ని చేతులు అతనివే. అన్నీ తనవే అయినప్పుడు యింక నాది అనేది ఎక్కడవుంది. అన్ని కన్నులు అతనివే ఏది చూచినా అతనే, ఎవరో నిన్ను హాస్యము చేశారనుకో ఎవరో రెండవ వ్యక్తి నిన్ను హాస్యము చేశాడని నీవు భావించుకో కూడదు. నా యందు వున్న దైవత్వమైతే వుందో అదే దైవత్వము నన్ను హాస్యము చేసింది అనుకో. అందులో యిందులో

వున్నది ఒక్కటే. నిన్ను ఎవరైనా విమర్శించినారనుకో ఎవరిని విమర్శించుచున్నాడు. తనను తాను విమర్శించుకుంటున్నాడు. వున్నది ఒక్కటే రెండు లేవుకదా. కనుక యిలాంటి ఆత్మభావాన్ని దినదినమునకు పెంచుకుంటూ పోవాలి. ఇలాంటి భావములను పెంచుకున్నప్పుడు రాగద్వేషాలకు యేమాత్రము కూడను అవకాశము లేకుండా వుంటుంది. మన మనస్సులో వుండిన లోపము ఒక్కటే అన్నాడు వేమన. కాని మానవుడు పిచ్చిపట్టి తిరుగుతున్నారు. తనయొక్క దానిని తాను తెలుసుకోటం కోసమని, తనలో వుండినదానిని తాను విసర్జించి దానినే తిరిగి ప్రపంచములో వెదకటానికి ప్రయత్నిస్తున్నాడంటే యిది పిచ్చిపట్టటం కాదా! తన చేతియందున్న కడియమును తాను మరచి నాకడియం ఎక్కడో ఎక్కడో అని వెదుకుకోటం యిది అజ్ఞానము యొక్క లక్షణము. నీవుదేనిని వెదుకుతున్నావో దేనిని ఆశిస్తున్నావో ఆవస్తువునీవే నిన్ను నీవు మరచిపోతున్నావు. కారణము అజ్ఞానమనే అంధకారమే. ఈ అజ్ఞానమనే అంధకారములోపల నీకు యేమి కనుపించదు. ఒక రూములో ప్రవేశించి అనేక వస్తువులు నీవు చూస్తున్నప్పుడు ఒక్కటి మాత్రం నీకు కనుపించదు. అన్నీ చూస్తున్నావు అన్నీ చూస్తున్న సమయములో నిన్ను నీవు చూడవు. ఈ జాగ్రత అనే దానిలో ప్రవేశించి అన్నింటిని వెదుకుతున్నాము, నిన్ను నీవు వెతుక్కోకుండా పోతున్నావు. తనను తాను వెతుక్కోలేనివాడే అజ్ఞాని. తనను తాను తెలుసుకుంటే సర్వము తెలిసినవాడై పోతాడు. అదే చిన్నపిల్లవాడైన ప్రహ్లాదుడు తండ్రికి బోధించినది. నాన్నా

లోకములన్నియున్ ఘడియలోన జయించినవాడవు
యింద్రియాలోకము చిత్తమున్ గెలువ నేరవు

నీయొక్క యింద్రియములు నీవు సాధించుకోలేకుండా ఎంతమంది రాజులను జయిస్తే వచ్చిన ప్రయోజనమేమిటి? నిన్ను నీవు సాధించుకున్నవాడే రాజ్యాన్నంతా సాధించుకున్నవాడు, విశ్వాన్నంతా సాధించుకున్నవాడు అవుతావు.

కనుక యిట్టి నిజతత్వాన్ని బోధించెడి కృష్ణుని యొక్క తత్వము. సర్వము యేకత్వముగా వుంటున్నది. నేను మీయందే వుంటున్నాను. అదే అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః మీ దేహము నాశ్రయించి మీలోనే నేను వైశ్వానర రూపములో వుంటుండి అన్నింటిని జరుపుతూ వుంటున్నానన్నాడు. ఇలాంటి సత్యాన్ని మనము నిజముగా విశ్వసిస్తే దేవుడు బయట వున్నాడనే భావము మనలో యెందుకు వస్తుంది. శ్లోకాలు చదువుతున్నాము, కంఠస్థము చేస్తున్నాము, ఆచరణలో పెట్టలేక పోతున్నాము. ఆచరణలో పెట్టలేనప్పుడు ప్రయోజనమేమిటి? ఇంటిలో అన్నివంటలు చేసి పెట్టుకున్నాము, ఉపవాసము చేస్తున్నాము. వంటలు చేసిన ప్రయోజనమేమిటి? వంటలు చేసినందుకు భుజించాలి. ఈ శ్లోకములు నేర్చుకున్నందుకు ఆచరించాలి. ఆచరించని శ్లోకములు ప్రక్కకు నెట్టాలి. ఆచరించని శ్లోకములు

427088616

కేవలము శోకానికే కారణము. మనము కేవలము పదములను మాత్రమే పుచ్చరిస్తున్నాము. యదార్థము నుమాత్రము గుర్తించటము లేదు. కనుక మొట్టమొదట పదములలో నున్న అక్షరములను, అక్షరము లోనున్న అర్థమును మనము గుర్తించాలి. అప్పుడే నీవు అక్షర స్వరూపుడవౌతావు. అక్షరాన్ని లోపలకు మ్రింగటము క్షరాన్ని మాత్రము అనుభవించటము యీవిధమైన ఆడంబరమును మనము పెంచుకుంటూ పోతున్నాము. ఈ ఆడంబరము వుండినంత వరకు కూడను ఆత్మతత్వము అతనికి చాలా దూరములో వుంటుంది. ఇలాంటివారు కోటి జన్మలు ఎత్తినప్పటికిని గుర్తించుకోలేరు. నేను దైవము యొక్క అంశమును అనే విశ్వాసాన్ని మనము పెంచుకోవాలి మొట్టమొదట. నేను దైవము ప్రత్యేకము కాదు. ఈ రెండింటి ఏకత్వము మనము అభివృద్ధిపరచుకొని గుర్తించటానికి తగిన కృషి చెయ్యాలి. అప్పుడే మనము నిజమైన కృష్ణతత్వాన్ని మన హృదయమునందు ఆవిర్భవింప చేసుకున్నవారమవుతాము. కనుక యీ చిత్తమును భగవంతునికి అర్పితము గావించుకొని, ఆ భగవత్ తత్వము చిత్తములో ఆవిర్భవింప చేసుకొని ప్రతిష్ఠింప చేసుకోటానికి తగిన కృషి చెయ్యాలి.

కృష్ణుని నవనీత చోరుడన్నారు. ఆ నవనీతము యేమిటి మన హృదయమే. ఈ హృదయాన్ని అర్పితము గావించుకోటమే దైవమును స్వీకరించటము. నీ హృదయాన్ని తాను స్వీకరించుకోటమే దీనికి చోరత్వము అని అంటున్నాము. ఇది భక్తులు ప్రీతితో పెట్టుకున్న పేరుగాని చోరత్వమనేది భగవంతుడు యేనాటికి చోరుడు కాదు. నీకు తెలియకుండా నీ నవస్తువును అపహరించినప్పుడు అది చోరత్వమని చెప్పవచ్చు. కాని నీకు తెలిపి, నిన్ను అడిగి నీద్వారానే దానిని పొందుతున్నాడు. నీవు చాలా నిద్రలో వుంటున్నావు. నిద్రించి మేల్కొని నీ యొక్క పదార్థము నాకందించమని యాచిస్తున్నాడు. ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్య వరాన్నిబోధత అతనిని లేపి, అతనిలో హెచ్చరిక తెప్పించి అతని చేతుల ద్వారానే ఆనందాన్ని అందుకుంటున్నాడు. అలాంటి సమయములో చోరుడెట్లా అవుతాడు. చోరుడు నిద్రించే సమయములో ఎవ్వరికి తెలియకుండా దానిని అపహరించుటము చోరత్వమంటారు. కనుక భగవంతునికి ప్రీతితో పెట్టుకున్న పేరేగాని చోరుడని భగవంతుడు చోరుడు కాదు. కాని భగవంతుని మానవస్థాయికి తెప్పించుకొని అతనికి ఒక పెండ్లాము, అతనికి ఒక యిల్లు, అతనికి సంసారము యీ రకముగా వుండినట్లుగా పోల్చుకోటము దీనిని సరైన రీతిగా అర్థము చేసుకొనలేక పోవటము యిది పూర్తి అజ్ఞానము. మాయినే అతను పతిగా భావించుకున్నాడు. ఆ పతి ద్వారానే జగత్తును సృష్టించాడంటే ఒక సతి కావాలా సృష్టించటానికి. సంకల్పముతోనే సర్వము సృష్టించవచ్చు. ఇది మనుష్యుల వారిస్థాయికి భగవంతుని తెప్పించుకొని వారు అనుభవించటానికి ప్రయత్నిస్తున్నారు. సీత లంకకు పోయిందని రాముడు ఏడ్చినట్లుగా పరితపించి

427088617

నట్టుగా ఆమె లేకపోతే తినలేకుండా, నిద్రలేకుండా యేమిటి యింతహిస్టీరియానా భగవంతునికి. భగవంతునికి యిలాంటి గుణాలు యెక్కడా లేవు. అలాంటి గుణములుంటే భగవంతుడు కాడు. వీటి యొక్క అంతరార్థములు వేరేవుంటున్నాయి. ఈ అంతరార్థములను విస్మరించి, పెడార్థములను అభివృద్ధి పరచుకొని ప్రపంచానికి చాటటానికి ప్రయత్నిస్తున్నారు. ఇది మహా పాపము. దైవగుణములు కాని వానిని మనము చాటటము యిది మహాపాపముకదా. ఇది పుణ్యమని మనము అనుకుంటున్నాము కాదు కాదు.